కేయూ బడ్జెట్ రూ.431.20 కోట్లు : వీసీ

మాట్లాడుతున్న వీసీ తాటికొండ రమేశ్

హనుమకొండ చౌరస్తా, మార్చి 30 : కేయూ అభివృద్ధిలో అందరి కృషి ఉందని, న్యాక్ ఏ ప్లస్ గ్రేడింగ్ సాధించడం ఒక గొప్ప అంశమని, 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.431.20 కోట్లతో అంచనా బడ్జెట్‌ను ప్రతిపాదించిందినట్లు వీసీ తాటికొండ రమేశ్ తెలిపారు. కేయూ సెనేట్ హాల్‌లో శనివారం జరిగిన 39వ అకడమిక్ సెనేట్ సమావేశంలో రిజిస్ట్రార్ మల్లారెడ్డి, సభ్యుల సమక్షంలో కామర్స్ కాలేజీ ప్రిన్సిపాల్, డీన్ అమరవేణి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ఉద్యోగుల వేతనాలు, విశ్రాంత ఉద్యోగుల పెన్షన్‌లు, ఇతర ఖర్చులకు రూ.449.73 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నుంచి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో రూ.134.94 కోట్లు కాగా, ఇతర వనరులు నుంచి రూ.296.26 రాబడి వస్తుందని అంచనా వేసినట్లు చెప్పారు. మాజీ వీసీ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు ప్రవేశపెట్టాలన్నారు. మాజీ వీసీ ఆచార్య విద్యావతి, అకడమిక్ సెనేట్ సభ్యుడు అంపశయ్య నవీన్, మాణిక్యం, శాతవాహన యూనివర్సిటీ మాజీ వీసీ ఇక్బాల్ అలీ, డీన్ రామనాథకిషన్, ఆచార్యులు మనోహర్, సురేశ్‌లాల్, వరలక్ష్మి, జ్యోతి, నరసింహాచారి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి, అకడమిక్ విభాగ సహాయ రిజిస్ట్రార్ కోలా శంకర్ పాల్గొన్నారు.

సహజ సిద్ధ పండ్లు మాత్రమే విక్రయించాలి

ఖిలావరంగల్, మార్చి 30 : రసాయనాలతో మాగిన పండ్లు కాకుండా సహజ సిద్ధంగా పండించిన పండ్లను మాత్రమే వినియోగదారులకు విక్రయించాలని గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సీ కృష్ణమూర్తి పండ్ల వ్యాపారులకు సూచించారు. వరంగల్ కలెక్టరేట్‌లో శనివారం ఆయన అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో పండ్లు మాగబెట్టే విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆహార పరిరక్షణ విభాగం, అమృతశ్రీ ఆహార పరిరక్షణ విభాగాలకు సంబంధించిన నియమ నిబంధనలను వివరించారు. ఎక్కువ మోతాదులో ఇథలిన్ పౌడర్‌ను వాడినట్లు గుర్తిస్తే పండ్లను అక్కడికక్కడే పారబోసి వ్యాపారులపై చర్యలు తీసుకోవాలన్నారు. సదస్సులో డీహెచ్‌వో శ్రీనివాస్‌రావు, మార్కెటింగ్ ఎంఈ ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

ట్రైనీ కానిస్టేబుళ్లకు ప్రత్యేక శిక్షణ

మడికొండ, మార్చి 30 : పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లోని ట్రైనీ కానిస్టేబుళ్లకు సీపీ ఆదేశాల మేరకు మడికొండ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రికార్డులు, స్టేషన్ పరిధి, నేర విచారణ ప్రక్రియ, కేసు ఫైల్ చేయడం వంటి అంశాలను వివరించారు. అలాగే, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తించాలనే విధానాన్ని తెలియజేశారు. ఇన్‌స్పెక్టర్ ప్రతాప్, ట్రైనింగ్ సెంటర్ అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF LAND ACQUISITION REHABILITATION AND RESETTLEMENT AUTHORITY AT HYDERABAD
I.A. No. 206 of 2024
IN
L.A.O.P. No. 287 of 2022
Between:
Porika Raju S/o. Madhu
-LR's: Porika Ramsingh, S/o. Late P. Raju
R/o. H.No: 31-2-38, Komatipally, Hanumakonda. ...Claimant No. 2(11)
AND
The Land Acquisition Officer/Revenue Divisional Officer, Hanumakonda. ...Referral Authority
Velgati Raji Reddy,
S/o. Venkataramanarsimha Reddy
R/o. H.No: 55-3-352/1,
Bheemaram, Hasanparthy (M) of Hanumakonda District. ...Claimant No. 6
Take notice that, the Hon'ble Authority passed orders in I.A.No.206/2024 dated 20-03-2024 issuing the present notice to you by way of paper publication. Hence I hereby informing you should come and present before the Hon'ble Authority on 24-04-2024 at about 10.30 A.M. either by person or through your counsel without fail; otherwise the Hon'ble Authority will be take appropriate steps against you. Hence to take notice accordingly.
Sd/- M.SRAVAN KUMAR REDDY
Advocate,
Office at Flat No: 402, 5th Floor, Kranthi Towers, Barkathpura, Hyderabad, T.S. Cell: 9666665507

ముగిసిన పదో తరగతి పరీక్షలు

హనుమకొండ చౌరస్తా/గిర్మాజీపేట, మార్చి 30 : పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. హనుమకొండ జిల్లాలో 67 పరీక్షా కేంద్రాల్లో శనివారం జరిగిన సోషల్ స్టడీస్ పరీక్షలో రెగ్యులర్ విద్యార్థులు 12018 మంది హాజరైనట్లు డీఈవో అబ్దుల్ హై పేర్కొన్నారు. జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ 9 పరీక్షా కేంద్రాలు, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు 21 పరీక్షా కేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు. అలాగే, వరంగల్‌లో చివరి రోజు పరీక్షకు 14 మంది గైర్హాజరైనట్లు డీఈవో వాసంతి తెలిపారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆమె వెల్లడించారు.

విశ్వాసం కోల్పోతున్న కాంగ్రెస్

- హామీలను తుంగలో తొక్కిన ప్రభుత్వం
- గ్రామాలకు సాగు, తాగు నీరు అందించలేని పరిస్థితి
- నీరందక ఎండిపోతున్న యాసంగి పంటలు
- తప్పడు కేసులతో ఇబ్బందులు పెడితే ప్రజాగ్రహం తప్పదు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

వర్ధన్నపేట, మార్చి 30: ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోతున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని ఇల్లంద గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమరస్వామి అధ్యక్షతన శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. వంద రోజులు గడిచినా ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలు, రైతులను మభ్యపెట్టే విధంగా అమలుకు సాధ్యం కాని హామీ లు ఇచ్చిందన్నారు. ప్రధానంగా రూ.2 లక్షల పంట రుణమాఫీని అమలు చేయకపోవడంతో రైతులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. యాసంగి సాగుకు కనీసం సాగునీరు అందించకపోవడంతో వరి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వేసవిలో ప్రజలకు తాగునీరు అందించే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు. గత ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయకపోతే, తప్పుడు కేసులతో తమ పార్టీ నేతలను ఇబ్బంది పెడితే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఎర్రబెల్లి హెచ్చరించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఐనవోలు, పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల ఇన్‌చార్జిగా తానే బాధ్యత తీసుకుంటానని దయాకర్‌రావు కార్యకర్తలకు చెప్పారు.

పార్టీని వీడిన వారితో నష్టం లేదు : పెద్ది

అనేక పదవులు అనుభవించిన నాయకులు పార్టీని వదిలిపోయినంత మాత్రాన బీఆర్ఎస్‌కు నష్టమేమీ లేదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. జిల్లాకు చెందిన పలువురు నాయకులు టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీస్సులతో అనేక పదవులు అనుభవించి, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొంతమంది బీఆర్ఎస్‌ను వీడిపోతున్నారని విమర్శించారు. కానీ, ఉద్యమ సమయం నుంచి పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలు ఎప్పుడూ పార్టీకి అండగా ఉంటారని స్పష్టం చేశారు. నాయకులు వెళ్లినంత మాత్రాన కార్యకర్తలు ఏమాత్రం అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. సమావేశంలో ఎంపీపీ అప్పారావు, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, మాజీ ఎంపీపీ నూనె భిక్షపతి, మాజీ ఏఎంసీ చైర్మన్లు గోపాల్‌రావు, సంపత్ రెడ్డి, జిల్లా నాయకుడు తుమ్మల యాకయ్య పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

రాయపర్తి : ఆరెగూడెంలో శనివారం ఎర్రబెల్లి దయాకర్‌రావు పర్యటించారు. గ్రామానికి చెందిన ఇంగ్లీ యాకయ్య, కడుదుల సోమన్నయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట బల్లకారి యాకయ్య, గాజులపాటి నర్మద ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య

పరమేశ్వర్(ఫైల్)

ఆత్మకూరు, మార్చి 30 : కామారం గ్రామానికి చెందిన ఎలగొండ పరమేశ్వర్(28) శుక్రవారం రాత్రి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రాజేశ్‌రెడ్డి తెలిపారు. పరమేశ్వర్ కొన్ని రోజుల నుంచి తాగుడుకు బానిసయ్యాడు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు. తండ్రి శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

చికిత్స పొందుతూ ఇద్దరి మృతి

ఖానాపురం/గిర్మాజీపేట, మార్చి 30: చికిత్స పొందుతూ ఎంజీఎం దవాఖానలో ఇద్దరు మృతి చెందారు. ఖానాపురం ఎస్సై రఘుపతి కథనం ప్రకారం బుధరావుపేటలో ఎస్‌కే ఉబేదుల్లా(10) శుక్రవారం సాయంత్రం తన మేనమామ అబిద్‌తో కలిసి ఇఫ్తార్‌విందులో పాల్గొనేందుకు మసీదుకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డు దాటుతుండగా కారు ఢీకొట్టింది. గాయపడిన ఉబేదుల్లాకు ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. అలాగే, కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన మేరుగు లక్ష్మణ్(41) మద్యం మత్తులో ఈ నెల 28న రాత్రి 8 గంటలకు ఇంటిపై నుంచి కింద పడ్డాడు. బలమైన గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ అతడు మృతిచెందినట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ శివ కుమార్ తెలిపారు.

కెనాల్‌లో పడి ఒకరి గల్లంతు

పోచమ్మమైదాన్, మార్చి 30 : ములుగు రోడ్డులోని ఎస్సారెస్పీ కెనాల్‌లో పెద్దమ్మగడ్డకు చెందిన సుధీర్ (39) గల్లంతయ్యాడు. డ్రైవర్‌గా పనిచేస్తున్న ఆయన శనివారం రాత్రి కెనాల్‌లో పడగా, అతడి కోసం ఫైర్ సిబ్బంది తీవ్రంగా గాలిస్తున్నట్లు వరంగల్ అధికారులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పారిశుధ్య కార్మికురాలికి గాయాలు

వరంగల్, మార్చి 30 : రోడ్డు ప్రమాదంలో పారిశుధ్య కార్మికురాలికి తీవ్రంగా గాయాలయ్యాయి. 15వ డివిజన్‌లో పనిచేస్తున్న తడుగుల సంపూర్ణ బైక్‌పై వెళ్తుండగా, గొర్రెకుంట క్రాస్ రోడ్ వద్ద లారీ ఢీకొట్టింది. దీంతో ఆమె రెండు కాళ్లు విరిగిపోగా, చికిత్స కోసం దవాఖానకు తరలించారు. సంపూర్ణను కార్మిక సంఘాల నేతలు పుల్లా రమేశ్, జన్ను ప్రకాశ్, పాశం రవి యాదవ్ పరామర్శించారు.

యూరియా కలిపిన నీరు తాగి 15 మేకలు మృతి

శాయంపేట, మార్చి 30 : యూరియా కలిపిన నీరు తాగి మేకలు మృతి చెందిన ఘటన శాయంపేటలో శనివారం జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బొంతల పోశాలు, జక్కుల సాంబాలు, బొంతల కుమారస్వామి తమ మేకలను మేత కోసం తీసుకెళ్లారు. శాయంపేట శివారులోని ఓ పొలం వద్ద యూరియా కలిపిన మేకలు నీటిని తాగాయి. దీంతో 15 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. అనూహ్య పరిణామంతో ఏం జరిగిందో అర్థం కాక మేకల కాపర్లు ఆందోళనకు గురయ్యారు. తమకు రూ.2.50లక్షల నష్టం సంభవించిందని, న్యాయం చేయాలని బాధితులు కోరారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా..

- వంద రోజుల్లో ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, మార్చి 30 : పరకాలలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం పరకాలలోని ఎఫ్‌జే గార్డెన్‌లో ఆయన మాట్లాడుతూ ఎవరికీ అధికారం శాశ్వతం కాదన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, వేధించిన పార్టీలోనే ఉంటూ ప్రజల తరపున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. పదేండ్లలో తెలంగాణలో రైతన్నల ఆత్మహత్యలు జరిగిన ఘటనలు లేవన్నారు. మూడు నెలల్లోనే రైతన్నలు, ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలతోపాటు నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నట్లు తెలిపారు. పరిపాలనను గాలికి వదిలేసి బీఆర్ఎస్ నేతలు, ఎమ్మెల్యేలను కొనే పనిలో కాంగ్రెస్ ఉందన్నారు. పదేండ్లు అధికారాన్ని అనుభవించిన కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇప్పుడు అధికార కాంక్ష కోసం పార్టీ మారడం సరికాదని పేర్కొన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్‌లో సంక్షోభం ఏర్పడుతుందని ఆ పార్టీ నేతలే చెబుతున్నారన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే 100 పడకల హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయాలని, మంజూరైన రోడ్ల పనులు ప్రారంభించాలని, పంటలకు నీరందించాలని డిమాండ్ చేశారు. తాను పార్టీ మారుతున్నానని కొంత మంది దుష్ప్రచారం చేస్తున్నారని, అలాంటివి మానుకోవాలని హెచ్చరించారు.

బీఆర్ఎస్‌లో చేరిన మోరె రాజేందర్..

పరకాల 5వ డివిజన్‌కు చెందిన మోరె రాజేందర్ కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే చల్లా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి ఆ పార్టీలో చేరి తప్పు చేశానన్నారు. ఆ పార్టీ విధానాలు నచ్చక తిరిగి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, జయపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

'కేసీఆర్ సర్కారులోనే సర్వమతాలకు సమ ప్రాధాన్యం'

రాయపర్తి, మార్చి 30 : కేసీఆర్ సర్కారులోనే రాష్ట్రంలో సకల మతాలు, కులాలన్నింటికీ సమ ప్రాధాన్యం లభించిందని బీఆర్ఎస్ నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి అన్నారు. రంజాన్ మాసం నేపథ్యంలో మండలకేంద్రంలోని ముస్లింలకు శనివారం స్థానిక మసీద్-ఏ-నూర్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మండల ఎన్నికల ఇన్‌చార్జి గుడిపూడి గోపాల్‌రావు, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావుతో కలిసి ఆయన హాజరయ్యారు.

ఇంటింటికీ భగీరథ నీరు అందించాలి

శాయంపేట మార్చి 30 : వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేశం సూచించారు. మండలంలోని గంగిరేణి గూడెం, సూర్యనాయక్ తండా, ఆరెపల్లి, కాట్రపల్లి, రాజుపల్లి గ్రామాల్లో శనివారం అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. తాగునీటి వాటర్ ట్యాంకులు, మంచినీటి బావులను పరిశీలించారు. అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నీటిని అందించాలని సూచించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈ చంద్రూనాయక్, ఏఈ వెంకటేశ్, ఎంపీడీవో ఫణిచంద్ర పాల్గొన్నారు.

బంగారం కోసం స్నేహితురాలి హత్య

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ రవీందర్

నర్సంపేట, మార్చి 30 : బంగారం కోసం స్నేహితురాలిని ప్రియురాలి సహాయంతో వ్యక్తి హత్య చేశాడు. ఈ మేరకు వరంగల్ డీసీపీ రవీందర్ శనివారం వివరాలు వెల్లడించారు. దుగ్గొండి మండలం మైసంపల్లికి చిందిన వెంగళ సుప్రియ(27)కు భర్త రాజ్‌కిరణ్, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజ్‌కిరణ్ హనుమకొండలోని ఎలక్ట్రానిక్ షాపులో పని చేస్తున్నాడు. సుప్రియ అనారోగ్యానికి గురికావడంతో ఇటీవల హైదరాబాద్‌లో ఉన్న తన మిత్రుడు శశికాంత్‌కు ఫోన్ చేసి దవాఖానల వివరాలు తెలుసుకుంది. శశికాంత్ స్వగ్రామం ములుగు. సుప్రియ ములుగులో చదువుకున్నప్పుడు శశికాంత్‌తో పరిచయం ఏర్పడింది. ప్రస్తుతం శశికాంత్ హైదరాబాద్‌లో ఉంటూ స్విగ్గీలో ఉద్యోగం చేస్తున్నాడు. అతడు అక్కడే ములుగు జిల్లా జగ్గన్నపేట పరిధి సారంపల్లికి చెందిన అజ్మీరా శిరీషతో సహజీవనం కొనసాగిస్తున్నాడు. అయితే, సుప్రియ ఫోన్ చేసిన విషయాన్ని అతడు శిరీషకు చెప్పాడు. దీంతో కోపోద్రిక్తురాలైన శిరీష శశికాంత్‌ను తీసుకొని హైదరాబాద్ నుంచి బైక్‌పై మైసంపల్లికి వచ్చింది. తాను శశికాంత్‌తో సహజీవనం చేస్తున్నానని, ఆయనకు మరోసారి ఫోన్ చేయొద్దని సుప్రియకు వార్నింగ్ ఇచ్చింది. ఆ సమయంలో సుప్రియ మెడలో ఉన్న బంగారంపై శిరీష కన్ను పడింది. దాన్ని కాజేసేందుకు సుప్రియను హత్య చేయాలని శశికాంత్, శిరీష పథకం పన్నారు. ఇందుకోసం వారు మరోసారి మైసంపల్లికి వచ్చారు. కానీ, ఆ సమయంలో ఇంట్లో సుప్రియ లేకపోవడంతో వెళ్లిపోయారు. తిరిగి ఈ నెల 23న మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో సుప్రియ వద్దకు వచ్చారు. సుప్రియ వంట గదిలో ఉండగా, వెనుక నుంచి వెళ్లిన శిరీష గట్టిగా పట్టుకోగా, శశికాంత్ గొంతు నులిమి చంపేశాడు. తిరిగి ఆమెను మంచంపై పడుకోబెట్టారు. సుప్రియ ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను తీసుకొని బైక్‌పై హైదరాబాద్‌కు పరారయ్యారు. హైదరాబాద్‌లోని ఏఎస్‌రావు నగర్‌లో బీమా గోల్డ్ కంపెనీలో పుస్తెలతాడు, రింగును కరిగించిన శిరీష, శశికాంత్ చెరో గొలుసు చేయించుకున్నారు. శిరీష కమ్మలు కూడా చేయించుకుంది. మిగిలిన వస్తువులను అమ్ముకోవడానికి ఖానాపురం మండలంలో తెలిసిన వారి ఇంటికి వస్తుండగా పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్నారు. వారిని చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకొని విచారణ చేపట్టగా నేరం ఒప్పుకున్నారు. దీంతో శశికాంత్, శిరీషను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రెండు తులాల బంగారు గొలుసులు, జత చెవిపోగులు, ఉంగరం, రెండు బంగారు పుస్తెలు, నాలుగు బంగారు పూసలు, బంగారు గొట్టం, జత వెండి పట్టీలు, హోండా షైన్ బైక్, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ వెల్లడించారు.

సబ్సిడీ వాహనాలకు స్వస్తి

- ఎస్సీ, ఎస్టీలకు పరిశ్రమల శాఖ నుంచి వాహనాల నిలిపివేత
- ఏప్రిల్ 1 నుంచి ఆపేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- ఇప్పటి వరకు 1500 మందికి సబ్సిడీ వాహనాలు

హనుమకొండ చౌరస్తా, మార్చి 30 : చిన్నతరహా పారిశ్రామిక ఔత్సాహికులను ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టింది. ఎస్సీ, ఎస్టీలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలు అందించేది. జిల్లా పరిశ్రమల శాఖ(డీఐసీ) ద్వారా కూడా సబ్సిడీ రుణాలు అందిస్తున్నది. ముఖ్యంగా డీఐసీలో రూ.కోటి వరకు సబ్సిడీ రుణాలు పొంది వాహనాలు తీసుకునే అవకాశం ఉంది. మహిళలకు 45 శాతం, పురుషులకు 35 శాతం రాయితీని ఇప్పటివరకు పరిశ్రమల శాఖ అందించింది. అయితే, రాయితీ ద్వారా వాహనాల మంజూరును ఏప్రిల్ 1 నుంచి ప్రభుత్వం నిలిపివేయనుంది. ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

అవకాశం ఉన్నప్పటికీ..

ఎస్సీ, ఎస్టీ ప్రజలకు సబ్సిడీపై వాహనాల కొనుగోలుకు అవకాశం కల్పించి వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. గతంలో ప్రభుత్వ కార్యాలయాల్లో పెద్ద అధికారికి ప్రభుత్వమే జీపు కేటాయించేది. అయితే, ఆ పద్ధతికి స్వస్తి పలికి ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీ ద్వారా వాహనం మంజూరు చేస్తే కార్యాలయాల్లో వాహనం కిరాయికి పెట్టి ఉపాధి పొందుతారనే నిర్ణయంతో ప్రభుత్వాలు ముందుకెళ్లాయి. లబ్ధిదారుల పేర్లతో కార్లు, ట్రాక్టర్లు, ఎక్స్‌కవేటర్లు, హార్వెస్టర్లు, టిప్పర్లు, బస్సులు, లారీలు ఇలా రూ.10 లక్షలకు పైబడి విలువైన వాహనాలు కొనుగోలు చేసినట్లు బ్యాంకులు, కార్యాలయాల రికార్డుల ద్వారా వెల్లడైంది. 2015 నుంచి ఇప్పటి వరకు సుమారు 1500 వాహనాలను అందించినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి.

మొగ్గుచూపని బ్యాంకర్లు..

ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీ రుణాల్లో భాగంగా వాహనాలు అందించడంలో బ్యాంకులు నిర్లక్ష్యం వహిస్తున్నాయనే ఆరోపణలున్నాయి. లక్ష్యాలు ఇచ్చి రుణాలు మంజూరు చేయాలని చెబుతున్నా బ్యాంకర్లు ససేమిరా అంటున్నారు. అలాగే, ఇక నుంచి వాహనాలను రాయితీపై పొందేందుకు సాధ్యపడదు. ఏప్రిల్ 1 నుంచి కొత్త వాహనాల మంజూరును ప్రభుత్వం నిలిపివేయనుంది. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మాత్రం పొందే అవకాశం ఉంది. దివ్యాంగులకు కూడా రాయితీ వాహనాలను అందిస్తుండగా దానిపై మార్గదర్శకాలు విడుదల కాలేదు.

నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ..

పరిశ్రమల శాఖ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు 2015 నుంచి సబ్సిడీపై వాహనాలు అందిస్తున్నాం. ఇప్పటికు సుమారు 1500 మంది వరకు వాహనాలు అందించాం. ఎక్కువగా ఫోర్‌వీలర్స్ తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి సబ్సిడీపై వాహనాలను నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఇంకా పూర్తి గైడ్‌లైన్స్ రాలేదు. భవిష్యత్‌లో కార్పొరేషన్ నుంచి సబ్సిడీ వాహనాలు పొందవచ్చు.

– హరిప్రసాద్, పరిశ్రమల శాఖ జీఎం

'అమ్మ' ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, మార్చి 30 : ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో విద్యా శాఖ, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మ ఆదర్శ కమిటీల్లో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, హెచ్ఎంలు మెంబర్ కన్వీనర్‌గా ఉంటారన్నారు. రెండేళ్ల పాటు కొనసాగే ఈ కమిటీలో విద్యార్థుల తల్లులను సభ్యులుగా ఎంపిక చేయాలన్నారు. కమిటీ పేర బ్యాంకు ఖాతా తెరవాలని సూచించారు. విద్యార్థులకు దుస్తులు కుట్టే బాధ్యతను స్వయం సహాయక సంఘాలు, టైలర్లకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, డీఈవో అబ్దుల్ హై, సీపీవో సత్యనారాయణరెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఎన్నికల నిర్వహణపై శనివారం సాయంత్రం జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, డీఆర్వో గణేశ్, పరకాల ఆర్డీవో నారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు ఓటుహక్కు వినియోగించుకోవాలి

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

ఖిలావరంగల్, మార్చి 30: ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ పీ ప్రావీణ్య కోరారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యంపై శనివారం ఆమె జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో 14 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు సేవలు అందిస్తున్నారన్నారు. వీరందరికీ వచ్చే నెల 1 నుంచి 3వ తేదీ వరకు శిక్షణ ఉంటుందన్నారు. ఆయా శిక్షణ కేంద్రాల వద్ద విధిగా పోస్టల్ బ్యాలెట్ ప్రీ ప్రింటెడ్ ఫాంతో సహా ఎపిక్ కార్డు జత చేసి శిక్షణ కేంద్రంలో అందజేయాలన్నారు. ఉద్యోగి ఓటరుగా నమోదైన ప్రాంతంలోనే ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు. సమీక్షలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, అదనపు క